తెలుగు దినపత్రిక
ప్రభాత జయభేరి
jayabheridaily.com
19-06-2024
బుధవారం
మల్కాజిగిరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
సంపుటి : 01 | సంచిక : 297 | పేజీలు : 8 | వెల : 4



జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..

ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం

అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత

jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889


JB జయభేరి



## ఐటీఐలను ఎటిసి మార్చాలన్నది

# ప్రభుత్వ లక్ష్యం

### మల్లేపల్లి ఐటిఐలో ఏటిసీలకు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

**జయభేరి, హైదరాబాద్ జూన్ 18**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మల్లేపల్లి ఐటిఐలో ఏటిసీలకు శంకుస్థాపన చేశారు. ఆధునిక పరిశ్రమల (ఇండస్ట్రీ 4.0) అవసరాలకు తగినట్లుగా యువతను తీర్చిదిద్దేందుకుగానూ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఎటిసి) మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఐటిఐలను ఎటిసిలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని 65 ఐటిఐలనుఎటిసిలుగా అప్ గ్రేడ్ చేసేందుకురాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టిటిఎల్)తో పదేళ్లకుగానూ అవగాహన ఒప్పందం (ఎంవొయు) కుదుర్చుకుంది. ఈ సందర్భంగా ఎటిసిలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐటిఐలను ప్రక్షాళన చేయాలన్నది తెలంగాణ ప్రభుత్వం నిర్ణయమన్నారు. అందులో

...మిగతాది 2 లో

## ఈ ప్రభుత్వానికి చెప్పిన..

# గోడకు చెప్పిన ఒక్కటే

- రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలన అటక్కేకింది
- 10 రోజులుగా అపాయింట్మెంట్ దొరుకని వైనం
- గోడకు వినతి పత్రం అంటించాం
- బిఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి



**జయభేరి, హైదరాబాద్ జూన్ 18**

రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలన పడకేసింది అనుకున్నాం...కానీ అటక్కేకిందని బిఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి అన్నారు.మంగళవారం సచివాలయం మీడియా పాయింట్ లో మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి పి.ఆర్ స్టంట్ మీద ఉన్న సోయి...ప్రజా సమస్యలు పరిష్కరించడంలో లేదని ఏద్దేవా చేసారు.ఆశా వర్కర్లు, అంగన్ వాడీలు,గురుకుల టీచర్లు, ఆందోళన చేస్తుంటే పట్టింపు లేదు...రాష్ట్రంలో హత్యలు,హత్యాచారాలు జరుగుతుంటే పట్టించుకోవడం లేదన్నారు.జీవో 46 బాధితులను పట్టించుకోవడం లేదని,60 మార్కులు వచ్చిన వారికి ఉద్యోగం వస్తె...90 మార్కులు వచ్చిన వారికి ఉద్యోగం రాలేదని అన్నారు.వారికి న్యాయం చేస్తామని మాటిచ్చారు..కాంగ్రెస్ కోసం పనిచేయాలని అన్నారు..ఇప్పుడు ఎన్నికలు ఐపోగానే మొహం చాటేశారని వుమర్శించారు.ఇప్పుడు జీవో 46 బాధితులు కాళ్ళు అరిగేలా తిరుగుతున్నారు..ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ ఎస్ పార్టీ కేటీఆర్,హరీష్ రావుని

...మిగతాది 2 లో

## మోడీ ప్రభుత్వం మైనార్టీలో

# ఉందనే ప్రచారం

- ఎంపీలను కాపాడుకొనే ఎత్తు గడ
- ఆత్మ రక్షణలో కాంగ్రెస్ పార్టీ



**జయభేరి, న్యూ డిల్లీ జూన్ 18:**

కేంద్రంలో వరుసగా మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం కొలువుదీరింది. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టారు. ఎన్డీయే మిత్రపక్షాలకు 292 మంది ఎంపీల బలం ఉంది. బీజేపీ సొంతంగా 240 మంది ఎంపీలున్నారు. ఎన్నికలకు ముందే బీజేపీ మరికొన్ని పార్టీలతో కలిసి ఎన్డీయే కూటమిగా బరిలోకి దిగింది. ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సొంతంగా తమకు 300కు పైగా సీట్లు వస్తాయని బీజేపీ ఆశించింది. కానీ ఫలితం భిన్నంగా వచ్చింది. కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం బీజేపీకి రాకపోయినప్పటికీ.. ఎన్డీయే ప్రభుత్వం

...మిగతాది 2 లో



## చినుకు

# జాడేది..!

- మబ్బులే తప్ప వర్షం పడని వైనం.
- జూన్ లోనూ తప్పని ఒక్క ఫోత
- ఎంతకి తగ్గని పగటి ఉష్ణోగ్రతలు

**జయభేరి, గోదావరిఖని:**

వానకాలం వచ్చినా మబ్బులే తప్ప చినుకు జాడలేదు. ప్రస్తుతం పెద్దపెల్లి జిల్లాలో విభిన్న వాతావరణం నెలకొంది. అటు వ్యవసాయానికి అవసరమైన వర్షాలు కురువకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. అసలైన తొలకరి పలకరింపు కోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. గతెడాది జూన్ లో ఒక మోస్తారుగా వర్షాలు పడ్డాయి, ఆరంభంలోనే

...మిగతాది 2 లో



## ఫోన్ ట్యాపింగ్ కేసు మరో మలుపు

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణలో కొన్ని రోజుల నుంచి రాజకీయ దుమారం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. ఇప్పుడు ఇందులో ఓ ఐటీ కంపెనీ కూడా భాగం ఉందనే అనుమానం కలుగుతోంది. తాజాగా ఆ సంస్థలో సోదాలు చేయడం కూడా సంచలనంగా మారుతోంది. ఫోన్ టాపింగ్ కేసు కీలక మలుపు తిరిగింది. ఎస్ఐబి కి టెక్నికల్ సపోర్టు అందిస్తున్న ఇన్నోవేషన్ ల్యాబ్ లో సిట్ అధికారులు సోదాలు చేశారు.

...మిగతాది 2 లో


## ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్లతో రాష్ట్ర ప్రభుత్వానికి

# రూ.6 వేల కోట్లకుపైగా నష్టం

**జయభేరి, హైదరాబాద్ జూన్ 18 :**

ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్లతో రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ.6 వేల కోట్లకుపైగా నష్టం వాటిల్లింది. ఈ విద్యుత్ కొనుగోళ్లతో తెలంగాణ విద్యు త్ సంస్థలు అంచనాలకు మించి నష్టపోయాయని ప్రభుత్వం లెక్కలు పేర్కొంటున్నాయి. ఒ ప్పందం ప్రకారం ఒక్క యూనిట్ ధర రూ.3. 90 మాత్రమే అని గత ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఒక్కో యూనిట్‌కు రూ.5.64 ఖర్చయినట్టుగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంటుంది. ఈ విద్యుత్ కొనుగోళ్లతో రాష్ట్ర విద్యుత్ సంస్థలు మరింత అప్పులపాలయ్యాయని ప్ర భుత్వం తెలిపింది. ఛత్తీస్‌గడ్ నుంచి ఇప్పటివరకు మనం కొన్న విద్యుత్ 17,996 మిలియ న్ యూ నిట్లు కాగా, ఇప్పటివరకు చేసిన చెల్లింపులు రూ.7,719 కోట్లు గా విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

...మిగతాది 2 లో



## 'నీట్' వివాదంపై సుప్రీం కోర్టు సీరియస్

**జయభేరి, న్యూఢిల్లీ జూన్ 18:**

వైద్య విద్యా కోర్సు ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీ జరిగాయన్న వార్తలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.. ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా... దానిని సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేసింది."న్యాయంగా వ్యవహరించాలి. తప్పు జరిగితే అంగీకరించాలి. ఫలానా చర్యలు తీసుకున్నాం అని వివరించాలి. కనీసం అదైనా మీ పనితీరుపై విశ్వాసం కలిగిస్తుంది" అని సుప్రీంకోర్టు , జాతీయ పరీక్ష మండలి (ఎన్ టిఏ)కు తెలిపింది. వైద్య విద్య ప్రవేశ పరీక్షలకు విద్యార్థులు ఎంత కఠినంగా శ్రమిస్తారో మరచిపోకూడదని పేర్కొంది.ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన 'నీట్' పరీక్షను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్ పై న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, ఎస్ విఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. సకాలంలో ఎన్ టిఏ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణను జులై 8కి వాయిదా వేసింది.



▶▶ మొదటిపేజీ తరువాయి

## ఈ ప్రభుత్వానికి చెప్పిన.. గోడకు చెప్పిన ఒక్కటే

కలిశారు..వారి పక్షాన మేము సిఎస్ ను కలవడానికి వచ్చాం..10 రోజులుగా చూస్తున్నాం..అపాయింట్మెంట్ ఇవ్వడం లేదు..ఈ ప్రభుత్వానికి చెప్పిన...గోడకు చెప్పిన ఒక్కటే అని వినతి పత్రం సెక్రటేరియట్ గోడకు అంటించి వచ్చామన్నారు. జీవో 46 బాధితుల పక్షాన నిలుస్తున్నం..వారికి న్యాయం జరిగే వరకు మేము కొట్లడుతామన్నారు.నేను ఎమ్మెల్సీ గా ఓడిపోవచ్చు..ప్రజా క్షేత్రంలో ఉంటాం.. చట్ట సభల్లో లెను...జన సభల్లో ఉంటా...బాధితులు పక్షాన నిలబడతా..బి ఆర్ ఎస్ పార్టీ బాధితులకు అన్ని విధాల అండగా ఉంటుంది..వారి పక్షాన మేము పోరాటం చేస్తాంసిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వారిని ప్రజా భవన్ పిలుచుకొని,వారితో భోజనం చేసి వారి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వాలు ఉద్యమాల వల్ల చట్టాలనే వెనక్కు తీసుకున్న సందర్భాలు ఉన్నాయి...ప్రజా పాలన అని చెబుతున్న రేవంత్ ప్రభుత్వం జీవో46 వెనక్కి తీసుకోవాలి..లేదా సవరణ చేయాలని రాకేష్ రెడ్డి డిమాండ్ చేసారు.

## ఐటీఐలను ఎటిసి మార్చాలన్నది ప్రభుత్వ లక్ష్యం

భాగంగానే వాటిని అడ్వాన్స్ డ్ ట్రైనింగ్ సెంటర్లుగా(ఏటిసీలుగా) అప్ గ్రేడ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.రాష్ట్రంలో 40 లక్షల మంది నిరుద్యోగులున్నారు. వారి సమయాన్ని వృథా కానివ్వకూడదనే ఉద్దేశంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో ''నేను ఇల్లు కట్టుకునే సమయంలో ఇంజనీర్ గ్రాడ్యుయేట్లు రూ. 15 వేలు లేక రూ. 20 వేలకే పనిచేస్తామన్నారు. అదే మేస్త్రీలు, నిర్మాణ రంగంలో అనుభవం ఉన్నవారిని అడిగితే రూ. 60 వేలు అడిగారు'' అని వివరించారు. సర్టిఫికేట్లు జీవన స్థాయిని పెంచడం లేదని అప్పుడే అర్థమయిందన్నారు. చాలా మంది అందుకే గల్ఫ్ కు వెళుతున్నారని పేర్కొన్నారు.

రాష్ట్రం నలుమూలల 65 ఐటిఐలను ఆధునీకరిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ డ్ అప్ గ్రేడ్ ట్రైనింగ్ సెంటర్లుగా మార్చేందుకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 307.96 కోట్లు కాగా, టిటిఎల్ వాటా రూ. 2016.25 కోట్లని వివరించారు. ఏటిసీల్లో శిక్షణ పొందిన వారికి టిటిఎల్ ఉద్యోగాలు కల్పిస్తుందని తెలిపారు.

* 65 ఐటీఐలను ఎటిసిలుగా అప్‌గ్రేడ్ చేస్తారు.
* ఆధునిక పరిశ్రమలకు అవసరాలకు అనుగుణంగా ఎటిసిల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం ఏటీసీల్లో అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటు చేస్తారు.
* శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను టిటిఎల్ నియమిస్తుంది.
* ఎటిసిల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల దీర్ఘ కాల (లాంగ్ టర్మ్) కోర్సుల్లో, 31,200 మందికి 23 రకాల స్వల్ప కాలిక (షార్ట్ టర్మ్) కోర్సుల్లో శిక్షణ అందిస్తారు.
* గత పదేళ్లలో రాష్ట్రంలోని ఐటిఐల్లో కేవలం 1.5 లక్షల మంది మాత్రమే శిక్షణ పొందారు. ఈ ఎటిసిలతో రానున్న పదేళ్లలో నాలుగు లక్షల మంది శిక్షణ పొందుతారు.
* ఐటీఐలను ఎటిసిలుగా మార్చే ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.2,324.21 కోట్లు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.307.96 కోట్లు (13.26 శాతం) కాగా టిటిఎల్ వాటా రూ.2016.25 కోట్లు (86.74)
* ఎటిసిలు కేవలం వివిధ కోర్సుల్లో శిక్షణకే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా పని చేస్తాయి. అలాగే ఈ ఎటిసిలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పాటు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, భారీ పరిశ్రమలకు సాంకేతిక కేంద్రాలుగానూ (టెక్నాలజీ హబ్) పని చేస్తాయి.
* ఎటిసిల్లో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి టిటిఎల్ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది.
* ఎటిసిలు భవిష్యత్తులో తమ సేవలను పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు అందజేస్తాయి.

## మోడీ ప్రభుత్వం మైనార్టీలో ఉందనే ప్రచారం

కేంద్రంలో ఉండాలని ప్రజలు తీర్పునిచ్చారు. ప్రధానమంత్రిగా మోదీ అభ్యర్థిత్వానికి ఎన్డీయే భాగస్వామ్యపక్షాలు ఓకే చెప్పాయి. దీంతో మోదీ వరుసగా మూడోసారి ప్రధాని అయ్యారు. మరోవైపు కాంగ్రెస్ మాత్రం బీజేపీకి ప్రభుత్వ ఏర్పాటుకు సంఖ్యాబలం లేదని.. మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించడం అనైతికమంటూ కాంగ్రెస్‌తో పాటు ఇండియా కూటమిలోని భాగస్వామ్యపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఓ అడుగు ముందుకేసి మోదీ ప్రభుత్వం మైనార్టీలో ఉందని.. ఎప్పుడైనా కూలిపోవచ్చన్నారు. అదే సమయంలో ఈ ప్రభుత్వం కూలిపోవాలని తాము కోరుకోవడం లేదంటూ మరో వ్యాఖ్య చేశారు. వాస్తవానికి మోదీ ప్రభుత్వం మైనార్టీలో ఉందా.. తగిన సంఖ్యా బలంతో ప్రభుత్వం ఏర్పాటుచేసిందా అనే విషయంలో ఎటువంటి అనుమానాలు అవసరం లేదు. ఎందుకంటే ఎన్నికలకు ముందే ఎన్డీయే కూటమిగా ఏర్పడి ప్రజల ముందుకెళ్లడంతో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ సీట్లు కూటమికి వచ్చాయి. దీంతో ఎన్డీయే సర్కార్ ఏర్పడింది. కానీ ఇండియా కూటమి విమర్శల వెనుక అసలు కారణంపై రాజకీయ విశ్లేషకులు పలు రకాల విశ్లేషణలు చేస్తున్నారు.కాంగ్రెస్ ఆరోపిస్తున్నట్లు మోదీ ప్రభుత్వం మైనార్టీలో లేదు. టీడీపీ, జేడీయూతో పాటు మరికొన్ని ఎన్డీయే భాగస్వామ్యపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు తమ మద్దతును ఉపసంహరించుకుంటే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కూలిపోవడానికి అవకాశం ఉంటుంది. కానీ ఎన్నికలకు ముందే పొత్తు పెట్టుకున్న కారణంగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఇప్పటికిప్పుడు మద్దతు ఉపసంహరించుకునే అవకాశాలు లేవని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. ఎన్డీయే కూటమిలో బీజేపీకి 240 మంది ఎంపీలు ఉన్నారు. ఇండియా కూటమిలో అతిపెద్ద పార్టీగా ఉన్న కాంగ్రెస్‌కు 99 మంది ఎంపీలు ఉండగా.. మహారాష్ట్రకు చెందిన కాంగ్రెస్ రెబల్ ఎంపీ ఒకరు ఆ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ బలం వందకు చేరింది. అధికారం చేపట్టాలంటే కాంగ్రెస్‌కు మరో 172 మంది ఎంపీల బలం అవసరం. ఎన్డీయే కూటమిలో ఉన్న పార్టీల మద్దతు లేకుండా కాంగ్రెస్ అధికారం చేపట్టడం కష్టం. ఇండియా కూటమి అధికారంలోకి రావాలంటే ఆ పార్టీలో ఇప్పుడున్న భాగస్వామ్య పక్షాలకు కలిపి 233 మంది ఎంపీల బలం ఉంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే మరో 39 మంది ఎంపీల మద్దతు అవసరం. టీడీపీ, జేడీయూకు చెందిన ఎంపీల సంఖ్య కలిపినా ఇండియా కూటమి సంఖ్య 261కి చేరుతుంది. ఇంకా 12 మంది ఎంపీల మద్దతు అవసరం. అంటే సుమారు మరో మూడు నుంచి నాలుగు పార్టీలకు చెందిన మద్దతు ఇండియా కూటమికి అవసరం. ఇన్ని పార్టీల కలయికతో ప్రభుత్వం ఏర్పడినా ఎన్నిరోజులు పాలన కొనసాగిస్తుందనే విషయం అనుమానేమనంటున్నారు రాజకీయ పండితులు. ఈ క్రమంలో మోదీ ప్రభుత్వానికి ప్రస్తుతం వచ్చిన నష్టం ఏమి లేదని.. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి అవసరమైన మెజార్టీ ఉందనే విషయాన్ని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.మోదీ వరుసగా మూడోసారి ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టారు. మరో ఐదేళ్లు కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉండే అవకవాశం ఉంది. దీంతో ఇండియా కూటమికి చెందిన కొందరు ఎంపీలను బీజేపీ ఆకర్షించే అవకాశం ఉందనే అనుమానంతోనే కాంగ్రెస్ నేతలు మోదీ ప్రభుత్వం త్వరలోనే కూలిపోతుందని.. మైనార్టీలో ఉందనే ప్రచారం చేస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీతో పాటు ఇండియా కూటమిలోని పార్టీలు తమ ఎంపీలు పార్టీ మారకుండా ఉండేందుకు ఈ ప్రచారానికి కాంగ్రెస్ తెరలేపిందనే చర్చ నడుస్తోంది. తమ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు చేజారిపోకుండా ఉండేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఎక్కువ కాలం ఉండదని.. ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందనే ఆశ కల్పించడం ద్వారా పార్టీ నాయకులను కాపాడుకునేందుకు వేసిన ఎత్తుగడగా తెలుస్తోంది. కాంగ్రెస్ తన వ్యూహంతో ఎంపీలను కాపాడుకోగలదా లేదా అనేది భవిష్యత్తులో తేలనుంది.

# డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి ఏపీ సచివాలయానికి పవన్

**జయభేరి, జియవాడ, జూన్ 18:**

ఏపీ సచివాలయానికి చేరుకున్నారు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఆయన సచివాలయానికి చేరుకున్న వెంటనే సెక్రటరీలు, పోలీసు ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. సచివాలయంలో అడుగు పెట్టిన వెంటనే పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. ఆ తరువాత సచివాలంలోని తన ఛాంబర్ ను పరిశీలించారు. ఇదిలా ఉంటే గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి అమరావతి మీదుగా సచివాలయానికి చేరుకునే మార్గం మొత్తం అభిమానులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వెంకటాయపాలెం సీడ్ యాక్సెస్ రోడ్‌లో డిప్యూటీ సీఎం పవన్‌కు ఘనస్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేశారు అభిమానులు. ఆయన వచ్చే మార్గం మొత్తం పూలబాట పరిచారు. దారిపొడవునా రైతులు, కూటమి నేతలు, జనసైనికులు, వీరమహిళలు పూలు జల్లుతూ స్వాగతం పలికారు. కొందరు పవన్ వీరాభిమానులు పవన్ కోసం ప్రత్యేకంగా భారీ గజమాల సిద్ధం చేశారు.ఎన్నికల ఫలితాలు విడుదలై డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన పవన్ కళ్యాణ్ తొలిసారి జూన్ 18న ఏపీ రాష్ట్ర సచివాలయానికి వెళ్లారు. అక్కడ తనకు కేటాయించిన చాంబర్ పరిశీలించారు. అక్కడి నుంచి నేరుగా సచివాలయంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు ఛాంబర్ కు వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలవనున్నారు. 2017 తర్వాత పవన్ సచివాలయానికి రెండవసారి వెళ్లనున్నారు. నాడు ఉద్దానం సమస్యలపై అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయి చర్చించారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి సచివాలయానికి వెళ్లిన పవన్.. రాష్ట్ర సచివాలయంలోని బ్లాక్2లో తనకు కేటాయించిన ఛాంబర్‌ని పవన్ పరిశీలించారు. పవన్ కల్యాణ్ సచివాలయంలో తనకు కేటాయించిన చాంబర్‌ను పరిశీలించారు. అంతకు ముందు విజయవాడలో తన క్యాంపు కార్యాలయన్ని పరిశీలించారు. తన కార్యాలయంలోనే ఆయన మంత్రిగా బాధ్యతలను చేపట్టనున్నట్లుగా తెలుస్తోంది. ఆ తర్వాత వరుసగా



సమీక్షా సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అంతకు ముందు పవన్ కల్యాణ్ ర్యాలీగా సచివాలయానికి వచ్చారు. ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సారి రావడంతో అమరావతి రైతులు ఘనస్వాగతం పలికారు. సీడ్ యాక్సెస్ రోడ్ మొత్తం పూలు చల్లుతూ స్వాగతం పలికారు. పలు చోట్ల గ్రామస్తులు ఆయనపై పూలవర్షం కురిపించారు. పవన్ కల్యాణ్ వెంట జనసేన పార్టీకి చెందిన మరో ఇద్దరు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా ఉన్నారు. వారు ఇప్పటికే తమకు కేటాయించిన శాఖల బాధ్యతలను తీసుకున్నారు. పవన్ చంద్రబాబు మధ్య రాష్ట్రంలో రాజకీయంగా, పాలనా పరంగా ఎదురు కానున్న సవాళ్ల గురించి చర్చ జరిగినట్లుగా తెలస్తోంది. పోలవరం ప్రాజెక్ట్ సందర్శన..అక్కడి పరిస్థితుల్ని చంద్రబాబు పవన్ కల్యాణ్‌కు వివరించారు. పోలవరం పూర్తి చేయాలంటే ఎంతో కష్టపడాల్సి ఉందని చెప్పినట్లుగా తెలుస్తోంది. మరో వైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైనా చర్చించు. అసెంబ్లలో ప్రతీ విభాగానికి సంబంధించిన శ్వేతపత్రం ప్రకటించాలని ఇప్పటికే నిర్ణయించారు. అప్పుల విషయంలో ఒక్క చిన్న తప్పు లేకుండా మొత్తం ప్రజల ముందు పెట్టాలని అనుకుంటున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ, పర్యావరణ, అటవీ శాఖ మంత్రిగా పవన్ బాధ్యతలు స్వీకరించనున్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. అంతకంటే ముందు పవన్ కల్యాణ్‌కు Y ప్లేస్ కేటగిరి, ఎస్కార్ట్ సెక్యూరిటీ పెంచింది ప్రభుత్వం. అలాగే బులెట్ ప్రూఫ్ కారును కూడా కేటాయించింది.

మొదటి సారి డిప్యూటీ సీఎం హోదాలో వస్తున్న పవన్ కల్యాణ్‌కు భారీ మానవహారంతో ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు అమరావతి రైతులు. మరోవైపు.. డిప్యూటీ సీఎం పవన్‌కు భద్రత పెంచింది ప్రభుత్వం. Y ప్లస్ సెక్యూరిటీతో పాటు.. బులెట్ ప్రూఫ్ కార్‌ను పవన్‌కు కేటాయించింది ప్రభుత్వం. బుధవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారు పవన్. కాసేపట్లో గన్నవరం చేరుకోనున్న పవన్ కల్యాణ్ విజయవాడలో డిప్యూటీ సీఎం క్యాంప్ ఆఫీస్ పరిశీలించనున్నారు. విజయవాడ ఇరిగేషన్ క్యాంప్ ఆఫీస్ పవన్‌కు కేటాయించారు. తర్వాత మంగళగిరి పార్టీ ఆఫీస్‌కు చేరుకోనున్నారు. మధ్యాహ్నం సచివాలయానికి సచివాలయానికి చేరుకుని రెండో బ్లాక్‌లోని తన ఛాంబర్‌ను పరిశీలించనున్నారు.డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టనున్న పవన్ కల్యాణ్‌కు Y ప్లేస్ కేటగిరి, ఎసకర్ట్ సెక్యూరిటీ పెంచింది ప్రభుత్వం. అలాగే బులెట్ ప్రూఫ్ కారును కూడా కేటాయించనుంది. ఉదయం 9.45 గంటలకు హైదరాబాద్ నుంచి గన్నవరం చేసుకోనున్న పవన్..10.30 గంటల మధ్య విజయవాడలోని డిప్యూటీ సీఎం క్యాంప్ ఆఫీస్‌కు చేరుకోనున్నారు.

# తూకంలో కోతలు.. అదనపు వసూళ్లు

- నాణ్యత ప్రమాణాలు గాలికి
- పట్టింపులు లేని అధికారులు
- కానరాని పర్యవేక్షణ
- జిల్లా కేంద్రమైన మండల కేంద్రమైన....
- మోసాలకు నెలవు

**జయభేరి, పెద్దపల్లి:**

అది జిల్లా కేంద్రమైన, మండల కేంద్రమైన పర్వా లేదు... ఇచ్చేవాడు ఎవరైనా మనకు కావాల్సింది డబ్బులు... జనాలు ఎలా పోయినా మాకేంటి.... జీతం డబ్బుల కంటే పెద్ద మొత్తంలో వచ్చే పైసలను ఎవరు వదులు కుంటారు... అనుకుంటున్నారేమో ఆయా శాఖల అధికారులు. ప్రజలకు నాణ్యతతో పాటు మోసం లేకుండాసేవలు అందించాల్సిన అధికారులు దుప్పటి వేసుకొని పడుకుంటున్నారు. హోటళ్ళు, కిరాణ షాపులు, చికెన్ సెంటర్ ఇలా చెప్పుకుంటూ పోతే మోసం చేయడానికి, వినియోగదారులను దోచుకొని జేబులు గుల్ల చేయాడానికి నిత్యం సదరు వ్యాపారస్తులు ఎదురు చూస్తూనే వున్నారు. ప్రజలకు ఏది నాణ్యమైనదో, తెలియక పోగా షాపుల వద్ద గ్రేడ్ ల వారిగా బోర్డులు పెట్టాల్సి ఉన్నా ఏ ఒక్క షాపు ముందు కనిపించడం లేదు. మరి అధికారులు ఈ విషయాలు ఎందుకు పట్టించుకోవడం లేదు. వినియోగదారులకు సరైన అవగాహన ఎందుకు కల్పించడం లేదు. పెట్రోల్ పంపుల్లో కల్తీ, పప్పు దినుసుల్లో కల్తీలు, చివరకు నిత్యావసరం వస్తువుల్లో కల్తీ జరుగుతున్నా సదరు శాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదు. వినియోగదారులు పిర్యాదు చేస్తే కానీ స్పందించనంత పని వారికేముందో ఆ దేవునికే తెలియాలి. వారు చేయాల్సిన పని నాణ్యమైన వస్తువులు వినియోగదారులకు అందేలా చూడాలి. కానీ వీరు చేస్తున్నదేమిటి.

వినియోగదారులకు కాకుండా వ్యాపారులకు వంతపాడటమే వీరి డ్యూటీనా. జిల్లాలోనే ఇలా ఉంటే మండల, గ్రామస్తాయిల్లో అధికారుల పనితీరు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. మనం కొనుగోలు చేసే ప్రతి వస్తువును ఎంఆర్ పీ రేటుకు తీసుకొని, బిల్లు ఇవ్వాల్సి ఉన్నా ఎక్కడా కూడా ఇది జరగడం



లేదు. దీని వల్ల ప్రభుత్వ ఆదాయనికి పెద్ద మొత్తంలో గండి పడుతుందనే చెప్పాలి.

ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి సేవ చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తడం లోని ఆంతర్యం ఏమిటో సదరు అధికారులు చెప్పాలి. జిల్లా కేంద్రానికి, మండల కేంద్రాలకు అనుకొని ఉన్న ఊర్లలో మొదలుకొని, ప్రతి గ్రామ పంచాయతీ లలో ప్రతి కిరాణా షాపుల్లో ప్రతి వస్తువు మీద ఎం ఆర్ పీకంటే ఎక్కువ మొత్తంలో తీసుకుంటున్నారు. శీతల పానీయాల మీద కూలింగ్ చార్జీల పేరుతో అధిక మొత్తం వసూలు చేస్తున్నారు. అలాగే

గత సంవత్సరం కాలం నుండి జిల్లా కేంద్రంలోని చికెన్ సెంటర్ నిర్వాహకులు సిండికేట్ గా మారి, దోచుకుంటున్నా పట్టించు కోకవడం, దీనికి తోడుగా తూకం వేయడంలో హస్త వాసి ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. ఇలా నిత్యం ప్రజలను ఏదో ఒక చోట దోపిడీ చేయడంతోపాటు నాణ్యమైన వాటిని అందించడంలో కూడా మోసాలలకు తెగబడు తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించడంతో పాటు వినియోగదారులను చైతన్యం చేసే కార్యక్రమాలు, వారికి న్యాయమైన సేవలు అందించాలని పలు వర్గాల ప్రజలు కోరుతున్నారు.

## చినుకు జాడేది..!

వరుణుడు కొంత కరుణించడంతో రైతులు ఉత్సాహంగా ఖరీఫ్ సాగు పనులు చేపట్టారు. కానీ... ఈ ఏడాది వరుణుడి జాడ కనిపించడం లేదు. జూన్ మూర్ఘశిర కార్తి సగం కోటి కాలం గడిచిన నైరుతి రుతుపవనాల ప్రభావం ఎక్కడ కాన రావడం లేదు. వర్షాలతో చల్లబడాల్సిన వాతావరణం భానుడి భగ భగాలతో మండిపోతుంది. ఏప్రిల్, మే నెలల్లో సూర్య ప్రతాపంతో అల్లాడిన ప్రజలు... జూన్, లో వర్షాలతో కొంత సేద తేరచ్చని, ఆశించారు. కానీ అది నిరాశ అవుతుంది. దట్టమైన మబ్బులు పడుతున్నా. గాలి దుమారంతో కూడిన చిరుజల్లులే పడుతున్నాయి తప్ప ఇప్పటివరకు భారీ వర్షం నమోదైన దాఖలు లేవు. అయితే రోజురోజుకు ఉష్ణోగ్రతలు మళ్లీ పెరుగుతున్నాయి. మండే ఎండలకు ఊకపోత తోడవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు పెరగడమే కాక రాత్రిపూట కూడా వాతావరణం వేడి గానే ఉంటుంది. జూన్ తొలి వారంలోనే వర్షాలు ప్రారంభమై, రెండో వారం నాటికి వాతావరణం పూర్తిగా చల్లబడాలి. కానీ ఇప్పటికీ సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తూనే ఉన్నాడు. జిల్లాలో మంగళవారం సుమారు 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అటు గాలిలో తేమ 70% ఉండడంతో ప్రజలు ఊకపోతుతో అల్లాడిపోతున్నారు. మరో వారం రోజుల పాటు ఇవే ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని వాతావరణం శాఖ హెచ్చరించడంతో ఆందోళన చెంచుతున్నారు. మృగశిర కార్తెకు ముందు రెండు రోజులు మాత్రమే, ఉరుములు, మెరుపుతో కొంత ఆశలు రేకెత్తించాయి. అయితే ఆరితలోనే గాలులు వేయడంతో మేఘాలు తేలిపోయాయి. ఆ తర్వాత రోజు ఇదే పరిస్థితులు నెలకొంటున్నాయి. విత్తుకునేందు కొనేందుకు. మరి కొంత సమయం ఉన్నప్పటికీ సీజన్ ప్రారంభంలోనే కాలం కలిసి రాకపోవడంతో కర్షకులు ఆందోళన చెందుతున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు మరో..

కీలకమైన డాక్యుమెంట్స్, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. హార్డ్ డిస్క్ లు సీజ్ చేశారు. మూడు సర్వర్లు, ఐదు మినీ డివైసెస్ తోపాటు హార్డ్ డిస్క్ లు సిట్ అధికారులు తమతో తీసుకెళ్లారు. కొన్నేళ్ల నుంచి ఎస్ఐబీకి టెక్నికల్ సపోర్టు ఇస్తున్న ఇన్నోవేషన్ ల్యాబ్ ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇరుక్కుంది. దీంతో ఆ సంస్థ యాక్టివిటీస్ పై సిట్ అధికారులు ఫోకస్ పెట్టారు. ఈ ఉదయం ఇన్నోవేషన్ ల్యాబ్ ఛైర్మన్ రవి కుమార్ ఇల్లు కార్యాలయంలో సోదాలు చేపట్టారు. ఈ సంస్థ బెంగళూరు, హైదరాబాద్ లో ఆఫీస్ లు నిర్వహిస్తోంది. రెండు ప్రాంతాల్లోని ఆఫీసుల్లో కూడా తనిఖీలు చేపట్టారు.

ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఈ సంస్థ ప్రత్యేక కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసిందని తెలుస్తోంది. ప్రతిపక్ష నేతల ఇళ్లతోపాటు మూడు జిల్లాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసినట్టు పోలీసులు చెబుతున్నారు. ఇలా ప్రతిపక్ష నేతలు సహా కీలకమైన వ్యక్తుల ఫోన్ ట్యాపింగ్ లో ఈ సంస్థ పాత్ర చాలా ఉందన్న అనుమానంతో నేటి సోదాలు సాగాయి. బెంగళూరు హైదరాబాద్ ఆఫీసుల్లో తనిఖీలు చేపట్టిన సిట్ బృందాలు అక్కడ సిబ్బందితో కూడా మాట్లాడారు.

వారి స్టేట్ మెంట్ ను రికార్డు చేసుకున్నారు. కీలక పత్రాలు, హార్డ్ డిస్కులు, సర్వర్ లను స్వాధీనం చేసుకున్నారు. రవికుమార్ ఇంట్లో దాచిపెట్టిన హార్డ్ డిస్క్ లను కూడా పోలీసులు తీసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్లో కీలక సూత్రధారిగా భావిస్తున్న ప్రణీత్రావు... ఈ ల్యాబ్ సహాయంతోనే ప్రతిపక్షాలను ట్రాప్ చేశారని అంటున్నారు. ఎస్ఐబీకి టెక్నికల్ సపోర్ట్ అని చెబుతున్నా... చేసేది మాత్రం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమే అని సిట్ అధికారులు అనుమానిస్తున్నారు.

## ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్లతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.6 వేల కోట్లకుపైగా నష్టం

ఛత్తీస్‌గడ్‌కు చెల్లించాల్సిన బకాయిలు రూ.1,081కోట్లు కాగా, ట్రాన్స్‌మిషన్ లైన్ ఛా ర్జీలు రూ.1362 కోట్లను కూ డా లెక్కిస్తే ఒక్కో యూనిట్ ఖర్చు రూ.5.64 ఖర్చయినట్టుగా అధికారులు తెలిపారు. ఈ లెక్కన గత ప్రభుత్వం చెప్పిన రేటు కంటే వ డ్డించిన ఛార్జీలతో దాదాపు రూ. 3,110 కోట్ల అదనపు భారం ప్రభుత్వంపై పడిందని విద్యు త్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. బకాయిల విషయంలోనూ రెండు రాష్ట్రాల మధ్య వివాదం ఇంకా తేలలేదు.కేవలం రూ.1, 081 కోట్ల బకాయిలున్నట్లు తెలంగాణ చెబుతుండ గా రూ.1, 715 కోట్లు బకాయిలున్నట్లు ఛత్తీస్ గఢ్ విద్యుత్ సంస్థలు లెక్క చూపుతున్నాయి. బకాయిల వివాదంపై ఛత్తీస్‌గఢ్ ఎలక్ట్రిసిటీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేయడం విశేషం. ఛత్తీస్‌గఢ్ వి ద్యుత్ 2017 చివరినుంచి అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి కూడా అరకొరగానే విద్యుత్‌ను ఛత్తీస్‌గఢ్ సరఫరా చేస్తోంది. ఎన్నడూ వెయ్యి మెగావాట్లు సాఫీగా చేయలేదని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అక్కడి నుంచి ఆశించిన సరఫరా తగ్గిపోవటంతో తెలంగాణ డిస్కంలు బహిరంగ మార్కెట్‌లో విద్యుత్‌ను కొనుగోలు చేయాల్సి వచ్చింది.

ఈ నేపథ్యంలోనే 2017 నుంచి 2022 వరకు రాష్ట్ర ప్రభుత్వంపై పడిన అదనపు భారం రూ.2,083 కోట్లుగా అధికారులు తెలిపారు.అయితే 2022 ఏప్రిల్ నుంచి ఛత్తీస్‌గఢ్ విద్యుత్‌ను సరఫరా నిలిపివేసింది. మరోవైపు ఛత్తీస్‌గడ్ నుంచి విద్యుత్‌ను తెచ్చుకునేందుకు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (పిజిసిఐఎల్) తో 1000 మెగావాట్ల విద్యుత్ స రఫరాకు కారిడార్ బుక్ చేసుకోవాల్సి వచ్చింది. ఈ కారిడార్ కూ డా విద్యుత్ సంస్థల కొంప ముంచింది.బుకింగ్ ఒప్పందం ప్రకారం విద్యుత్ తెచ్చుకున్నా తెచ్చుకోకపోయినా పిజిసిఐఎల్ కు సరఫరా ఛార్జీలు కట్టాల్సిందే. ఈ నేపథ్యంలోనే విద్యుత్‌ను వాడకున్నా కట్టిన అదనపు ఛార్జీలు రూ.638 కోట్లుగా తేలింది. దీనికి తోడు గత ప్రభుత్వం నిర్లక్షంతో కారిడార్ల బు కింగ్ తో అదనపు నష్టం వాటిల్లిందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. కేవలం 1000 మెగావాట్ల కారిడార్ సరిపోతుండగా అనవసరంగా మరో 1000 మెగావాట్ల విద్యుత్ సరఫరాకు అడ్వాన్సుగా కారిడార్ బుక్ చేసింది. ఛత్తీస్‌గడ్ విద్యుత్ లభించే అవకాశం లేదని ఈ కారిడార్‌ను అర్థాంతరంగా రద్దు చేసుకుం ది. ఈలోగా జరగాల్సినంత నష్టం జరిగింది. పరిహారం కింద రూ.261 కోట్లు కట్టాలని పిజిసిఐఎల్ డిస్కంలకు నోటీసులు జారీ చేసింది. అవగాహన లేకుండా చేసుకున్న కారిడార్ ఒప్పందం చేసుకోవటంతో ఈ సమస్య తలెత్తింది. ఈ విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందానికి ఇప్పటివరకు తెలంగాణ ఈఆర్సీ ఆమోద ముద్ర వేయలేదు. ఈఆర్సీ ఆమోదం లేకుండా ఛత్తీస్‌గఢ్‌కు చెల్లించిన వేల కోట్ల రూపాయలను అడ్డదారి చెల్లింపులుగానే పరిగణించాలని విద్యుత్ శాఖ ఇంజనీర్లు, ఉన్నతాధికారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూ కబ్జాలు.. దోపిడీ.. అవినీతి

- అణగారిన వర్గాలలు.. పేద ప్రజల భూముల కబ్జాలు
- ఓట్లు వేయలేదని కక్షతోనే కబ్జాలలు
- మండలంలో కబ్జాకు గురైన భూములలో నాయకులే హస్తంమే
- కబ్జాలు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలే
- పోలీసులు జోక్యం చేసుకోవద్దని హెచ్చరిక

జయభేరి, ఘట్కేసర్ :





మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ కాచవని సింగారం, ముత్వెల్ గూడెం గ్రామంలో వందల సంవత్సరాల చరిత్ర గల బర్ల దొడ్ల భూములను అక్రమంగా కబ్జా గురి చేస్తున్న విషయం తెలుసుకొని మేడ్చల్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అక్కడికి దొడ్లను సందర్శించి వారికి పూర్తి మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు వాళ్ళ పార్టీకి ఓటు వేయలేదని కక్షతో అధికారులతో, పోలీసులతో కలిసి వందల సంవత్సరాల చరిత్ర గల బర్ల దొడ్ల భూములను కబ్జాలకు గురి చేస్తున్నారని. ఘట్కేసర్ మండలంలో కబ్జాకు గురైన భూములలో నాయకులే హస్తంమేనని అణగారిన వర్గాల, పేదల జోలికి వెళ్ళొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తం వెంకట్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాస్వ రాజుగౌడ్, భూ బాధిత కుటుంబాలకు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మెట్రో ఎండీ NVS రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. బేగంపేటలోని మెట్రో భవన్ లో మెట్రో ఎండీ NVS రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గం లో నెలకొన్న పలు విషయాల మీద వినతి పత్రం అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా లోకల్ ఎమ్మెల్యే గా మెట్రో జాబ్స్ లో 30% లోకల్ వాళ్ళకే ఇవ్వాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎండీ తప్పకుండా ప్రయత్నం చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జయభేరి, కాప్రా



పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4, 5వ డివిజన్లో సమస్యలపై డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ పర్యటించడం జరిగింది. ముఖ్యంగా వార్డులలో డ్రైనేజ్ సమస్యలు, రోడ్ల సమస్యల గురించి కమిషనర్ తో పర్యటించి ఉన్నటువంటి సమస్యలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాసారం మహేష్, బొడిగె కృష్ణ గౌడ్, కో ఆప్షన్ మెంబర్ చిలుముల జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ, అధికారులు కార్యకర్తలు, మహిళలు పాల్గొనడం జరిగింది.

జయభేరి, మేడిపల్లి



## స్కాలర్ షిప్ వెంటనే విడుదల చేయాలి

జయభేరి, దేవరకొండ :

పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్లను వెంటనే విడుదల చేయాలని టీ.యన్.యస్.ఎఫ్.దేవరకొండ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ జర్పుల జగన్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు స్కాలర్ షిప్స్ విడుదల చేయకపోవడం చాలా బాధాకరం.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందంచి వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యం ఆందోళన చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం టీఎన్ఎస్ఎఫ్ నాయకులు జమల్ పూర్ వంశి సాయి గౌడ్ వినయ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను పెంచడం సామాజిక బాధ్యత

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జయభేరి, కాప్రా :



చెట్లను పెంచడం సామాజిక బాధ్యత అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో మన బడి కార్యాలయంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సృష్టిలో సమస్త జీవరాసులు ఒకదానిపై మరొకటి ఆధారపడి పర్యావరణాన్ని కలుషితం చేయడాన్ని ఆపివేద్దాం. మన అందరికీ ఇల్లు లాంటి భూమాతను చాలా ఆరోగ్యకరంగా, ఆకు పచ్చగా ఉంచేందుకు కృషి చేద్దాం అని రానున్న రోజుల్లో పర్యావరణ మార్పులు, కాలుష్య భూతమే ప్రపంచ మానవాళికి పెను సవాలుగా మారబోతుంది అని ఆ ప్రమాదాన్ని గుర్తించి ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మనందరి పైనా ఉంది. పచ్చదనాన్ని కాపాడటంతో పాటు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించడం కూడా అంతే ముఖ్యం అని ఆరోగ్యకరమైన వాతావరణంలో మనం నివసించటంతో పాటు రానున్న తరాలకు ఈ భూమిని, పర్యావరణ సమతుల్యతను అంతే ఆరోగ్యంగా అందించడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల HM బాపు రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తా

శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణ అభివృద్దే తన లక్ష్యమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 15,16,1,13 వార్డులలో పర్యవేక్షించి పాత బజార్ లో ప్రభుత్వ కార్యాలయ నిర్మాణం కోసం పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాలను పరిశీలించారు. పలు వార్డుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణ వార్డుల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనిస్తూ,ప్రతి వార్డులో కావలసిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, తదితర అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు. పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పించి, పట్టణ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోడ్పాటు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఖిల్లా గుట్ట పార్కింగ్ పనులు తదిత్వరగా పూర్తి చేయాలని, ముస్లిం మైనార్టీ షాది ఖాన పనులను అతి త్వరలో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఖిల్ల బాయి పునరుద్ధీకరణ చేపట్టాలని, డ్రైనేజ్, వాటర్ ఎస్ టిపి వద్ద నీటిని శుద్ధి చేసి పట్టణ ప్రగతి పార్కులకు నీటిని వాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహా, వైస్ చైర్మన్ రహత్ అలీ, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశర్లు, రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్,కౌన్సిలర్లు భూదేవి సైదులు, జయప్రకాశ్, గాజుల మురళీ, ఈద్గా మరియు మక్కా మస్జిద్ ఈద్గా కాంప్లెక్స్ అధ్యక్షులు సయ్యద్ అజిమోద్దీన్, మాజీ అధ్యక్షులు మహమ్మద్ నజీరుద్దీన్,స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు,అధికారులు తదతరులు పాల్గొన్నారు.

## అధ్యక్షులుగా దామోదర్ రెడ్డి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నిక



జయభేరి, దేవరకొండ :

వరంగల్ లో ఆల్ ఇండియా గ్రామీణ డాగ్ సేవక్ యూనియన్ తెలంగాణ సర్కిల్ నాలుగో మహాసభలు ఈనెల 15,16వ తేదీలలో నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి ఇక్కడ పెద్ద సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ తెలంగాణ సర్కిల్ అధ్యక్షులుగా ముదిగొండ బిపిఎం వి. దామోదర్ రెడ్డిని రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈ సందర్భంగా వి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు బిపిఎంగా పనిచేస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు అనుసంధానంగా ప్రజలకు సేవలు అందిస్తున్న బిపిఎంల సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని తెలిపారు. రెండవసారి అధ్యక్షులుగా తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రస్థాయిలో ఇచ్చే పోరాట పిలుపు కార్యక్రమాలకు కూడా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## AITUC అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

జయభేరి, దేవరకొండ :



అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు వేతనాలు రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్ 10 లక్షలు హెల్పర్ కు ఐదు లక్షలు ఇవ్వాలని ఏఐటియుసి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ డిమాండ్ చేస్తుంది. ఏఐటియుసి ఆధ్వర్యంలో దేవరకొండ సిడిపిఓ కార్యాలయంలో మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా AITUC అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు శాంతా బాయి మాట్లాడుతూ.. గతంలో 24 రోజుల సమ్మె చేసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతామని, వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని వాటిని వెంటనే అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నెలకు 18000 అంగన్వాడీలకు వేతనం చెల్లించాలని కోరారు రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రస్తుతం హేల్పర్ కు 50 వేలు టీచర్లకు లక్ష రూపాయలు ఇవ్వడం అన్యాయమని అన్నారు. గతంలో 24 రోజుల సమ్మె చేస్తే నేటికీ సమ్మె కాలము వేతనం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు రోజురోజుకు పని భారం పెరుగుతుంది తప్ప వేతనాల పెరగడం లేదని ఆందోళన తెలిపారు. ప్రభుత్వ వెబ్సైట్లో అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేయడం వల్ల ఎలాంటి సంక్షేమ పథకాలు నోసుకోవడం లేదని అన్నారు ప్రభుత్వము ప్రవేశ పెట్టే అన్ని సంక్షేమ పథకాలకు అంగన్వాడి టీచర్లను ఆయాలను అర్హులుగా ప్రకటించాలని కోరారు .నూతన ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీలతో చర్చలు జరిపి వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు మణెమ్మ, బాగ్య, స్వప్న, కే బాగ్యలక్ష్మి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం




జయభేరి, దేవరకొండ :

శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ బుధవారం తన నివాసంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈలు, ఈఈ, డిఈ, ఏఈ అధికారులతో పెండింగ్ ప్రాజెక్టుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలని,భూ సేకరణ ఆర్ అండ్ ఆర్ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. డిండి కాలువల ఆధునికరణ ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అన్నారు. "పది గుడ్లు తిన్న పాము.. నేను ఉపాసమున్నా అని చెప్పినట్టు" దేవరకొండకు చుక్క నీళ్లు లేకుండా నాశనం చేసిన కేసిఆర్.. ఈ రోజు నాకేం తెల్వదు. నేనేం చేయాలే అంతావాళ్లేనని ఆరోపించడం సరికాదని అన్నారు. గత పదేండ్లలో నల్గొండలో జరిగిన అభివృద్ధి శూన్యం అని, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి రైతుల ఉసురుపోసుకుందని వాపోయారు. రాబోయే రోజుల్లో ప్రజలందరికి సంక్షేమం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఇరిగేషన్ శాఖ ఎస్ఈలు, ఈఈ, డిఈ, ఏఈలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# కన్నడ హీరో మాజీ భార్యపై పరువు నష్టం దావా

కన్నడ ఇండస్ట్రీలో కొన్ని రోజులుగా వివాదాలు హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. ఇటీవలే ఓ హత్య కేసులో కన్నడ స్టార్ హీరో దర్శన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారని తెలిసిందే. ఈ వివాదం కొనసాగుతుండగానే.. మరో హాట్ న్యూస్ తెరపైకి వచ్చింది. కాంతార ఫేం సప్తమి గౌడ కన్నడ నటుడు యువ రాజ్‌కుమార్ మాజీ భార్య శ్రీదేవిపై పరువు నష్టం దావా వేసింది. వివరాల్లోకి వెళితే.. కన్నడ హీరో శివరాజ్‌కుమార్ సోదరుడి కుమారుడు యువ రాజ్‌కుమార్ యువ సినిమాతో డెబ్యూ ఇచ్చాడు. ఈ సినిమాలో సప్తమి గౌడ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటించింది. యువ రాజ్‌కుమార్ తన భార్య శ్రీదేవికి విడాకులివ్వడం హాట్ టాపిక్‌గా మారింది. అయితే శ్రీదేవి చాలా ఇంటర్వ్యూల్లో తన విడాకుల విషయాన్ని ప్రస్తావిస్తూ సప్తమి గౌడ వల్లే తనకిలా జరిగిందంటూ చెప్పుకొచ్చింది. సప్తమి గౌడ, తన భర్త అఫైర్ వల్ల తమ పెండ్లి పెటాకులైందంటూ వాపోయింది శ్రీదేవి. శ్రీదేవి తనపై పదే పదే దాడి చేస్తుండటంతో.. సప్తమి గౌడ తాజాగా రూ.10 కోట్లకు పరువు నష్టం దావా వేసింది. తనకు నష్టపరిహారం చెల్లించడంతోపాటు ప్రజల ముందు క్షమాపణలు చెప్పాలని శ్రీదేవిని డిమాండ్ చేస్తోంది సప్తమి గౌడ. ఈ వివాదం రాబోయే రోజుల్లో ఏ స్థాయికి వెళ్తుందనేది చూడాలి మరి.






# అది కచ్చితంగా ఆచరిస్తా..

బాలీవుడ్‌లోకి అడుగుపెట్టాక రష్మిక తీరే మారిపోయింది. తన ఫొటో షూట్‌లతో అక్కడి హీరోయిన్లను కూడా షాక్‌కి గురిచేస్తున్నది ఈ బెంగళూరు భామ. రీసెంట్‌గా సముద్రతీరాన పసుపురంగు మోడ్రన్‌డ్రెస్‌లో రష్మిక చేసిన ఫొటో షూట్ బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. అక్కడి కుర్రకారుకైతే కలలరాణిగా మారింది రష్మిక. ఈ ఫొటోలను తన ఇన్‌స్టాలో పోస్ట్ చేసి 'మీకే అధిక ప్రాధాన్యత.. ఇచ్చుకోండి..' అంటూ క్యాప్షన్ జతచేసింది. ఇక అభిమానులు కామెంట్లతో చెలరేగిపోతున్నారు.

బాలీవుడ్ కెళ్లగానే ఈ మేకోవర్ ఏంటి? అని ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ 'రోమ్‌లో ఉన్నవాళ్లు రోమన్స్‌లా బతకాలి.. అనేది పెద్దలమాట. నేను అది కచ్చితంగా ఆచరిస్తా. బాలీవుడ్‌లో ఎలా ఉండాలో అలా ఉంటేనే అవకాశాలు. అయితే నటిగా నాకంటూ కొన్ని పరిధులున్నాయి. వాటిని మాత్రం అతిక్రమించను. ఏ భాషలో నటిస్తే, ఆ భాష అమ్మాయిగా మారిపోవడం నాకిష్టం' అని చెప్పుకొచ్చింది నేషనల్ క్రష్.

# వెంకటేశ్ సినిమా కోసం వైజాగ్‌లో అనిల్ రావిపూడి..!

టాలీవుడ్‌లో కామిక్ టైమింగ్ ఉన్న యువ దర్శకుల్లో ఒకరు అనిల్ రావిపూడి..స్టైలిష్ కామింగ్ టైమింగ్‌తో వినోదాన్ని పంచే యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు వెంకటేశ్. ఈ ఇద్దరి క్రేజీ కాంబినేషన్‌లో మరో సినిమా వస్తుందని అందరికీ తెలిసిందే. ఇప్పటికే ఎఫ్2, ఎఫ్ 3 సినిమాలతో అలరించిన ఈ ఇద్దరు మరో సినిమాతో అందరినీ కడుపుబ్బా నవ్వించేందుకు రెడీ అవుతున్నారంటూ ఇప్పటికే నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తుంది. వెంకీ సినిమా కోసం స్క్రిప్ట్ వర్క్‌ను పూర్తి చేశాడట అనిల్ రావిపూడి. లేటెస్ట్ టాక్ ప్రకారం ఈ డైరెక్టర్ ప్రస్తుతం వెంకీ కొత్త ప్రాజెక్ట్ కోసం వైజాగ్‌లో డైలాగ్స్ రాసే పనిలో ఉన్నాడని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త షికారు చేస్తోంది. అనిల్ రావిపూడి ట్రేడ్ మార్క్ కామెడీతో కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా సినిమా ఉండబోతుందని తెలుస్తుండగా.. 2025 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. ఇదే నిజమైతే వెంకీ మామ అభిమానులకు మాత్రం శుభవార్తే అని చెప్పాలి. మరి రాబోయే రోజుల్లో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఏదైనా ప్రకటన వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు. వెంకటేశ్ ప్రస్తుతం రానా నాయుడు సీజన్ 2లో నటిస్తున్నాడు. రానా దగ్గుబాటితో కలిసి నటించిన రానా నాయుడు ఫస్ట్ సీజన్‌కు మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చింది. అడల్ట్ కంటెంట్‌తో అభ్యంతర సంభాషణలతో సాగే ఫస్ట్ సీజన్‌పై ట్రోల్స్ కూడా వచ్చాయి. మరి సెకండ్ సీజన్ ఎలా ఉండబోతుందన్నది ఆసక్తి నెలకొంది.





# హను రాఘవపూడి డైరెక్షన్‌లో ప్రభాస్..

అందాల రాక్షసి సినిమాతో ఎంట్రీతోనే మంచి సక్సెస్ అందుకున్నాడు హను రాఘవపూడి. ఆ తర్వాత పలు సినిమాలు తెరకెక్కించిన ఈ టాలెంటెడ్ డైరెక్టర్ 2022లో సీతారామం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. ఈ సినిమా తర్వాత కొత్త సినిమా ఏం ప్రకటించలేదు. తాజాగా ఆసక్తికర అప్‌డేట్ ఒకటి ఫిలిం నగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది.గ్లోబల్ స్టార్ ప్రభాస్ కు కథను వినిపించాడని, ఫైనల్ డ్రాఫ్ట్ చూసిన ప్రభాస్ ఇంప్రెస్ అయ్యాడని ఓ వార్త టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఈ చిత్రం సీతారామం, రాధేశ్యామ్ లా వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగనుండగా.. కొన్ని ఎపిసోడ్స్‌లో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నాడట. అంతేకాదు ప్రభాస్ మొదట లుక్ టెస్ట్, ఫొటోషూట్ చేయాలని హను రాఘవపూడికి సూచించాడని మరో ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌లో జోష్ నింపుతోంది.

ఇదే నిజమైతే రాబోయే రోజుల్లో ఈ ఇద్దరి కాంబినేషన్ సిల్వర్ స్క్రీన్‌పై మెరువడం ఖాయమైనట్టే. హను రాఘవపూడి మరి ప్రభాస్‌ను ఎలా చూపిస్తాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రభాస్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటిస్తోన్న సలార్ 2ను పూర్తి చేయనున్నాడు. ఆ తర్వాత సందీప్ రెడ్డి వంగా స్పిరిట్ డిసెంబర్‌లో మొదలు పెట్టబోతున్నాడు.

ప్రభాస్ ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ మూవీ కల్కి 2898 ఏడీ (Kalki 2898 AD)తోపాటు మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్, ప్రశాంత్‌నీల్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ సలార్ 2 సినిమాలు చేస్తున్నాడు. కాగా ప్రస్తుతం ఈ పాన్ ఇండియా స్టార్ ఫోకస్ అంతా కల్కి 2898 ఏడీపైనే ఉంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com